అంబేద్కర్ అందరికీ ఆదర్శం

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వాడవాడలా అంబేద్కర్ జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

ఎస్పీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీసులు

వంగూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గువ్వల బాల్‌రాజు

నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

కొల్లాపూర్, ఏప్రిల్ 14 : సమసమాజ స్థాపన, బడుగు బలహీనవర్గా అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జగదీశ్, చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్‌కు అడుగడుగునా అవమానాలు ఎదురైనా ఆత్మన్యూనతకు గురికాలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ మహెమూదాబేగం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎండీ ఫయాజ్, పీఆర్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి : కలెక్టర్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 14 : భారత రత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయడమే మనం ఆయనకిచ్చే నివాళి అని కలెక్టర్ ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్‌లాల్‌తో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్ పాల్గొన్నారు. ప్రజా, దళిత, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పట్టణంతోపాటు, ఆయా మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, సీపీఎం, సీఐటీయూ, కేవీపీఎస్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి : ఎమ్మెల్యే

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 14 : బీఆర్ అంబేద్కర్ జయంతిని కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంలు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, తాహేర్ అలీ, బీఆర్ఎస్ పట్టణశాఖ ఎస్సీ అధ్యక్షుడు శేఖర్, పర్వతాలు, సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా మండలంలోని అన్నిగ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మనోహరచెన్న కేశవ్, ఎంపీడీవో వెంకట్రాములు పాల్గొన్నారు. అదేవిధంగా మార్చాలలో రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే కశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంతో పాటు పలువురు హాజరై ప్రారంభించారు.

చారకొండలో..

చారకొండ, ఏప్రిల్ 14 : బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు సిరుసనగండ్ల, జూపల్లి, చంద్రాయన్‌పల్లి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ధర్మసమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరుసనగండ్ల మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పశుల శ్రీను, డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

తిమ్మాజిపేట..

తిమ్మాజిపేట, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఏప్రిల్ 14 : మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానకూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

లింగాల మండలంలో..

లింగాల, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సామాజిక కార్యకర్త బాలాజీ, ఎరుకల సంఘం నాయకుడు శ్రీనివాసులు, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు బాలస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షులు అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్నిగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెల్దండలో ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమ్రాబాద్‌లో బైక్ ర్యాలీ..

అమ్రాబాద్, ఏప్రిల్ 14 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో అంబేద్కర్ సంఘం, దండోరాయూత్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు.

బల్మూరులో..

బల్మూరు, ఏప్రిల్ 14 : మండలంలో బాణాలలో సంపగి రమేశ్, రామేశ్‌నాయక్ అన్నదానం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, జీపీలు, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

కోడేరు మండలంలో..

కోడేరు, ఏప్రిల్ 14 : మండలంలో గ్రామ పంచాయతీ , బస్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహాల వద్ద లిటిల్‌సోల్జర్స్ యూత్‌అసోసియేషన్ డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బాడుగదిన్నెలో రిటైర్డ్ ఆర్మీ జనాన్లు పెద్ద వెంకటస్వామి, కృష్ణయ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, ఏప్రిల్ 14 : మండలంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో యువజన సంఘం ఆధ్వర్యంలో పటాకులు కాల్చుతూ ఊరేంగింపు నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలో జెడ్పీటీసీ గౌరమ్మ, గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్ విష్ణు, ఎంపీటీసీ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, సింగిల్ విండో మాజీచైర్మన్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ నర్సింహ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ అందరివాడు : ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ అందరివాడని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని పుల్జాల గేట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు.

తాడూరు మండలంలో..

తాడూరు, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

అచ్చంపేట పట్టణంలో..

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 14 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కోడేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేస్తున్న నాయకులు

అచ్చంపేటలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మాజీమంత్రి కేటీఆర్‌ను కలిసిన మాజీఎమ్మెల్యే

కేటీఆర్‌ను కలిసిన మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గోళిశ్రీనివాస్‌రెడ్డి, సత్యం, జెడ్పీటీసీలు

కల్వకుర్తి, ఏప్రిల్ 14 : బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను శనివారం రాత్రి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కలిశారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు నియోజకవర్గంలో భారీ మెజార్టీ గెలిపించేందుకు వీలుగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో నియోజవర్గస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చ నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో పాటు రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి, దశరథ్‌నాయక్ తదితరులు హైదరాబాద్‌లో మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. అప్పటికే అక్కడ ఉన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి నియోజవర్గంలో ఎన్నికల్లో చేపట్టనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కేటీఆర్‌కు వివరించారు. ఈనెల 18న నియోజకవర్గంలో అభ్యర్థి ఆర్ఎస్‌తో కలిపి భారీ ఎత్తున కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని కేటీఆర్‌కు వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి రావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు..

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- వంద పడకల దవాఖానను త్వరలో అందుబాటులోకి తెస్తాం
- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి

దవాఖాన పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఏప్రిల్ 14 : పట్టణ సమీపంలో నిర్మిస్తున్న వంద పడకల దవాఖానను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం దవాఖాన పనులతోపాటు వైద్య సేవలందిస్తున్న మాతా శిశుసంరక్షణ హాస్పిటల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానకు వచ్చే గర్భిణులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హన్మంతునాయక్, నాయకులు నాగరాజు, కృష్ణ మనాయుడు, రమేశ్ పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్యశిబిరం

వైద్యపరీక్షలకు పేర్లను నమోదు చేసుకుంటున్న రోగులు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 14 : పట్టణంలోని షిర్డిసాయి ప్రశాంతి సన్నిధిలో ఆదివారం సత్యసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితవైద్య శిబిరం విజయవంతమైంది. 436 మందికి వైద్యపరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రతినెలా రెండోఆదివారం ప్రశాంతి సన్నిధిలో నిర్వహించే ఉచితవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో వైద్యులు స్వామి, కృష్ణ, విజయ్,ప్రవళిక, పూజిత, మహర్షి, చంద్రకాంత్, శ్రీధర్ నిర్వాహకులు ఉన్నారు.

ముగిసిన జైభీమ్ దీక్ష

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జైభీమ్ దీక్షాపరులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలో నెల పాటు జైభీమ్ దీక్ష చేపట్టిన సమితి సభ్యులు దీక్షా విరమణకు ఆదివారం జహీరాబాద్‌లోని రేకుల్గి బుద్ధ విహార్‌కు తరలివెళ్లారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు వంకేశ్వరం నిరంజన్ మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు 50మంది యువకులతో నిర్వహించిన భీమ్ దీక్షా విరమణ కోసం రేకుల్గి బుద్ధ విహార్‌కు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు దేవరపాగ బంగారయ్య, ప్రధాన కార్యదర్శి కొత్త పరశురాం, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని జొన్నలబొగుడకు చెందిన రవీందర్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాది నారాయణగౌడ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం రుణాలు అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జైగౌడ ఉద్యమ మండల అధ్యక్షుడు యుగేంధర్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులున్నారు.

ఉత్సవ విగ్రహాల అందజేత

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 14 : మండలంలోని చంద్రకల్‌కు చెందిన బొల్లగం శ్రీనివాసులు రూ.లక్ష విలువ చేసే శ్రీరాముడి ఉత్సవ విగ్రహాలను చింతలరాయుడి ఆలయానికి ఆదివారం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన శ్రీరామనవమిని పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహించేందుకు విగ్రహాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అంబలికేంద్రం ప్రారంభం

అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు

కొల్లాపూర్, ఏప్రిల్ 14 : రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఆదివారం అంబలికేంద్రాన్ని కౌన్సిలర్లు ప్రారంభించారు. పేదల దాహార్తితోపాటు ఆకలిని తీర్చేందుకు అంబలికేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెమూదాబేగం, కౌన్సిలర్లు నర్సింహారావు, బాలస్వామి, రహీంపాషా, శ్రీదేవీగౌతంగౌడ్, మేకల శిరీష, మేకల రమ్య, కర్నే అలివేల, శ్రీలక్ష్మి, రాముడు నాయకులు తదితరులున్నారు.

'సామూహిక కవిగానం' కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైటర్స్ ఫోరం సభ్యులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 14 : సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'సమూహ గానం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నిరంజన్ పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే సామూహిక గానానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం నాగర్‌కర్నూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిగాయకులు రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడంలో తమవంతు ప్రయత్నం చేసేందుకే ఈ సామూహిక కవిగానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కవులు మద్దిలేటి, గౌస్ పాషా, తిరుపతయ్య, డీటీఎఫ్ నాయకులు శ్రీధర్‌శర్మ, గోవర్ధన్, డీటీయూ నాయకులు జానయ్య, ఆంజనేయులు, అర్జున్, సుబ్బయ్య, సైదులు, విష్ణు, జయశంకర్, తదితరులు ఉన్నారు.

బీజేపీతో దేశానికి ప్రమాదం

- కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

కొల్లాపూర్, ఏప్రిల్ 14 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని, ఆ పార్టీ దేశానికి ప్రమాదకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. కొల్లాపూర్‌లో ఆపార్టీ జిల్లా నాయకుడు ఫయాజ్ నివాసంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాలకు పై గా వస్తాయని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారన్నారు. బీజేపీ మీడియా సహకారంతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది తప్పా ఆచరణలో అంతా శూన్యమన్నారు. అదానీ, అంబానీలాంటి వారు ఎన్ని తప్పులు చేసినా, ఎన్నికల బాండు 8వేల కోట్లు బీజేపీకి ఇచ్చారని ఆరోపించారు. నైతిక విలువలు లేకుండా, అధికారమే ప్రధానంగా, దేశాన్ని చిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలనర్సింహ, నాయకులు కేశవులుగౌడ్, వెంకటయ్యయాదవ్, కోళ్ల యేసయ్య తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి రోడ్ షోలో మాట్లాడుతున్న మల్లురవి

బిజినపల్లి, ఏప్రిల్ 14 : బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి అన్నారు. ఆదివారం బిజినేపల్లి లో ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. అనంతరం కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, రాము లు తదితరులు ఉన్నారు. కాగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

నీరులేక వాడిపోతున్న ఉపాధిమొక్కలు

గాజర శివారులో ఎండిపోయిన హరితహారం మొక్కలు

వంగూరు, ఏప్రిల్ 14 : అధికారుల నిర్లక్ష్యంతో నీరు వుండి కూడా మొక్కలకు నీరు అందించకపోవడంతో ఉపాధిహామీ ద్వారా నాటిన హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంబడి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పెద్దెత్తునా నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను పెంచి వాటిని ప్రభుత్వ స్థలాలు, ప్రధాన రోడ్ల వెంబడి, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటారు. నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలదే. వేసవిలో నీరు లేని గ్రామాల్లో మొక్కలకు నీటిని అందించలేదంటే ఓ అర్థముంది. కానీ పుష్కలంగా నీటిసౌకర్యం వుండి మొక్కలకు నీటిని అందించకుండా ఎన్నో గ్రామ పంచాయతీల్లో మొక్కలు వాడిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలకు నీరు పోసి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.